మరో ప్రజా సంకల్పం

Maro Praja Sankalpam • Main Edition

# గెలవాలంటే రౌడీయిజం చేయాలి

## సర్పంచుల గెలుపులో కుప్పం, మంగళగిరికి మించిపోయాను

### మంత్రి మండిపల్లి వ్యాఖ్యలు

సాక్షి, మదనపల్లి: ఎదుటివారు ఏమనుకున్నా మనం గెలవాలంటే రౌడీయిజం చేయాల్సిందేనని అన్నమయ్య జిల్లా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం మదనపల్లి మున్సిపల్ పాలకవర్గ ప్రమాణస్వీకారం జరిగింది. దీనికి హాజరైన ఆయన సభలో ప్రసంగిస్తూ '20 ఏళ్ల రాయచోటి మున్సిపల్ చరిత్రలో గతంలో ఒక కౌన్సిల్ సీటు కోసం కొట్లాడిన తాను, ఇప్పుడు 44 మున్సిపల్ వార్డులను గెలుచుకున్నా, 68 ఎంపీటీసీ సానాలను గెలుచుకున్నాను. సర్పంచుల విషయంలో అయితే కుప్పం, మంగళగిరిని మించిపోయినాం ..72 సర్పంచులను దక్కించుకున్నాం. 26వ తేదీ జరిగే పోలింగ్‌లో మిగిలిన 11 సర్పంచులను గెలుస్తాం' అని అన్నారు. 'దీన్ని ఎదుటివారు రౌడీయిజం అంటున్నారు. నేను అనేది ఒకటే మనం అన్నీ చేయాలి. రౌడీయిజం చేయాలి, చెడ్డా చేయాలి, మంచి చేయాలి. మనం చేసే పనికి ఎదుటివాడు మన ముందు నిలబడకూడదు' అంటూ ఆయన రాయచోటిలో ఏకగ్రీవంగా చేసుకున్న ఎంపీటీసీ, సర్పంచ్ పదవులను ఉద్దేశించి గొప్పగా చెప్పుకున్నారు. 'ఎన్నికలు అయిపోయినాయి ఇక స్థలాలు, భూములు ఎక్కడ ఉన్నాయి అనేది పదిలిపెట్టండి' అని వ్యాఖ్యానించారు.



